తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
12 అక్టోబర్ 2025
పేజీలు : 8
Follow :

## అభివృద్ధి పనుల విషయంలో బహిరంగ చర్చకు సిద్ధం..



వార్తా మెయిన్ పేజీలో



## మెడిసిన్ సీట్ సాధించిన విద్యార్థికి సన్మానం

**సదాశివ నగర్ అక్టోబర్ 11( జనంసాక్షి):**

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామంలో ఆల్ ఇండియా ర్యాంకు సాధించి మెడిసిన్ లో సీటు పొందిన నక్షత్రా అనే విద్యార్థిని మాజీ జెడ్పీటిసి పడిగేలా రాజేశ్వరరావు ఘనంగా సన్మానించారు. గ్రామానికి చెందిన జోగు ఆనంద్ కూతురు ఆల్ ఇండియా ర్యాంకులో మెడిసిన్ సీటును పొందారు. ఈ విద్యార్థిని ఆదర్శంగా తీసుకొని మరి కొంతమంది విద్యార్థులు పోటీపడి సీట్ సాధించి తల్లిదండ్రుల కలలు సహకారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ పశువుల సాయిలు, అంబరీశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ రాజిరెడ్డి ,వజ్జే పల్లి మల్లయ్య గంగాధర్ రావు, బండ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి భీమేశ్వర స్వామి ఆలయంలో రాజన్న దర్శనం

- వేములవాడ రాజన్న దర్శనాల్లో తాత్కాలిక మార్పులు..
- అభివృద్ధి పనుల దృష్ట్యా భక్తులకు తాత్కాలిక ఏర్పాట్లు.
- భక్తులు సహకరించాలి ఆలయ ఈవో రమాదేవి

**వేములవాడ(జనంసాక్షి):**

దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వేములవాడ రాజన్న ఆలయంలో ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల కారణంగా భక్తుల దర్శనాల్లో, సేవల్లో తాత్కాలిక మార్పులు చేస్తున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఈవో రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. నేటి నుండి భీమేశ్వర స్వామి ఆలయంలో దర్శనం ప్రారంభమవుతుందని అన్నారు. ఆలయ అభివృద్ధి పనుల నేపథ్యంలో, భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించేందుకు శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో తాత్కాలిక ఏర్పాట్లు చేశారు. శనివారం నుండే భీమేశ్వర స్వామి ఆలయం నుండి దర్శనాలు ప్రారంభమయ్యాయి.

**నిత్య కైంకర్యాలు యథావిధిగా..**

ఆదివారం నుండి రాజరాజేశ్వర స్వామి ఆలయంలోని సాధారణ దర్శనాలను నిలిపివేయడం జరుగుతున్నప్పటికీ, ఆలయంలో స్వామివారికి జరిగే నిత్య కైంకర్యాలు మాత్రం యథావిధిగా, శాస్త్రోక్తంగా నిర్వహించబడతాయని ఈవో స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా తీసుకున్న ఈ నిర్ణయానికి భక్తులు, ప్రజలు సహకరించి, తాత్కాలికంగా ఏర్పాటు చేసిన భీమేశ్వర స్వామి ఆలయం నుండి రాజన్న దర్శనం చేసుకోవాలని దేవస్థానం అధికారులు కోరారు.




# సంఘటితంగా ఉండి హక్కుల కోసం పోరాడితేనే హక్కులు సాధ్యమవుతాయి

### టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి..

**కరీంనగర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 11 (జనంసాక్షి):**

సంఘటితంగా ఉండి హక్కుల కోసం పోరాడితేనే హక్కులు సాధ్యమవుతాయని టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోషల్ వెల్ఫేర్ మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పు సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించగా, ఈ కార్యక్రమానికి దారం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన దారం శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ఉద్యోగులు ప్రస్తుతం దయనీయ పరిస్థితుల్లో ఉన్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగుల జీపీఎఫ్, గ్రాట్యుటీ, పెన్షన్, లీవ్ సాలరీలు నెలల తరబడి రాక, అనేక మంది ఉద్యోగులు తమ కూతుళ్ల వివాహాలు, అప్పులు, అత్యవసర వైద్య చికిత్సలు కూడా చేయలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నెలకు 700 కోట్ల రూపాయలు ఉద్యోగుల సంక్షేమం కోసం కేటాయిస్తుందని చెబుతోంది. ఆ నిధుల్లోనైనా అత్యవసర చికిత్సలు పొందుతున్న ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన వారికి ముందుగా చెల్లింపులు చేయాలని ప్రభుత్వం కరుణాపూర్వకంగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని వేడుకున్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే మా జీవన స్థాయి మెరుగవుతుందని ఆశించామని, కానీ ఇప్పుడు దాచుకున్న డబ్బుల కోసం ఉద్యోగులు ధర్నాలు చేయవలసిన పరిస్థితి రావడం చాలా దురదృష్టకరమన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విజయవంతం చేసేది ప్రభుత్వ ఉద్యోగులే కాబట్టి వారి సంక్షేమాన్ని కాపాడటం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. అలాగే ఆయన మాట్లాడుతూ, “సోషల్ వెల్ఫేర్ మినిస్టీరియల్ అసోసియేషన్ వంటి సంఘాలు సంఘటితంగా ముందుకు వస్తేనే హక్కుల సాధన సాధ్యమవుతుంది. టీఎన్జీవోలు ఎల్లప్పుడూ మీతో అండగా ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా టీఎన్జీవో ఆమోదించిన ధ్రువీకరణ నియామక పత్రాలను సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి అందజేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యూఏ అరవింద్ కుమార్ వార్షిక నివేదికను సమర్పించగా, కోశాధికారి కే. జీవన్ వ్యయ పట్టికను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు గూడ ప్రభాకర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి అరవింద్ సింగ్, జిల్లా కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యూఏ అరవింద్ కుమార్, కోశాధికారి కె. జీవన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె. సంపత్ కుమార్, ఉమెన్స్ వింగ్ రాష్ట్ర అసోసియేట్ కె. లత, అసోసియేషన్ నాయకులు హెచ్. రాజీవ్ రాజు, డప్పు గోపాల్, ఎం. రహీముద్దీన్, కొప్పుల హనుమంతరావు, మన్నే సత్యనారాయణ, రాళ్లబండి వెంకటప్రసాద్, అస్లాం, హైమావతి, రవీందర్, శ్రావణ్, చైతన్య, ప్రీతం, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## సాంకేతిక పరిజ్ఞానం ఉజ్వల భవిష్యత్‌కు మార్గం



**రాయికల్అక్టోబర్ 11 (జనం సాక్షి )!**పట్టణంలోని విజ్డం హై స్కూల్ లో శనివారం రోజు రోబో చాంప్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్లానిటోరియం షో ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులకు అంతరిక్షంలో గల వాతావరణం,గ్రహాలు, నక్షత్రాలు, చంద్రుడి మీద ఉండే వాతావరణం, ఉపగ్రహాల ప్రయోగం,సముద్రం లోపల నివసించే జీవులు, సముద్ర గర్భంలో ఖనిజాలు, శిలాజాలు,నీటి యొక్క అలజడుల గురించి ఈ షో ద్వారా పూర్తి అవగాహన కల్పించారు. విద్యార్థులు అందరూ నిజమైన అనుభూతిని పొందామని, తరగతి లో పాఠాలు వినడం తో పోలిస్తే ఎంతో పరిజ్ఞానం పొందగలిగామని సంతోషం వ్యక్తం చేసారు.పాఠశాల కరెస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం తో ప్రపంచం రోజు రోజుకి కొత్త పుంతలు తొక్కుతుందని,దానితో పోటీ పడాలంటే విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం తప్పనిసరి అని, తద్వారా విద్యార్థుల ఆలోచన విధానం, పరిధి పెరుగుతుందని,భవిష్యత్ రోజుల్లో నూతన ఆవిష్కరణలకు పాఠశాలలో నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలు పునాది అని అన్నారు. సాంకేతికతను చెడు కోసం కాకుండా, మంచి పనులకు ఉపయోగించుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్ నివేదిత రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మేరు సంఘం ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం



**మంథని, (జనంసాక్షి) :** మేరు సంఘం భవనం కోసం రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు 20 లక్షల రూపాయలు మంజూరు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం మంథని పట్టణంలోని గాంధీ చౌక్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తా లో ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి మంథని నియోజకవర్గ మేరు సోదరులు కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘం మహిళా నాయకురాలు గూడూరి సులోచన, మాడిశెట్టి లావణ్య, మేరు సంఘం నాయకులు మాడిశెట్టి ప్రతాప్, మాడిశెట్టి రాజేశ్వర్, మంథని సాయి చరణ్, మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మండల అధ్యక్షులు అయిలి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోట్కారి కిషన్ జి తో పాటు అధిక సంఖ్యలో మేర సంఘ కులస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆశా వర్కర్స్ యూనియన్ నూతన జిల్లా కమిటీ ఎన్నిక

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 11 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా నాల్గవ మహాసభలు జిల్లా కేంద్రంలోని సిఐటియు జిల్లా కార్యాలయం నందు జరిగినవి ఈ మహాసభలో నూతన కమిటీని ఉద్దేశించి యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి సిఐటియు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడారు .కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నల్ల చట్టాలను నాలుగు కోడ్ రూపంలో తీసుకువచ్చి దేశవ్యాప్తంగా ఉన్న కార్మికుల హక్కులను హరించి వేసిందని అన్నారు. మన హక్కులను కాపాడుకోవాలని సమస్యలను పరిష్కరించుకోవాలన్న పోరాటమే ఏకైక మార్గమని తెలిపారు. ఈ సభలో ఎన్నికైన నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే మూడు సంవత్సరాలు ఈ కమిటీ పని చేస్తుందని తెలిపారు. జిల్లాలో అన్ని పోరాట కార్యక్రమాలకు రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు.నూతన జిల్లా కమిటీయూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడిగా సిఐటియు చంద్రశేఖర్జిల్లా అధ్యక్షురాలుగా ఇందిర, కార్యదర్శిగా రాజశ్రీ, కోశాధికారిగా మమత, ఉపాధ్యక్షులుగా మంజుల, నాగమణి, అనిత,సహాయ కార్యదర్శులుగా విజయ, పల్లవి, వీరితోపాటు 35 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.



# సగరుల సంక్షేమానికి కృషి చేయాలి

**హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు**



**వీణవంక అక్టోబర్ 11 (జనం సాక్షి)** వీణవంక సగరుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని కరీంనగర్ జిల్లా సగర సంఘం అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్ కోరారు. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్‌బాబు ను సగర సంఘం నాయకులువీణవంక మండల కేంద్రంలో శుక్రవారం రోజున మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఇటీవల హుజురాబాద్ మండలంలోని కనుకులగిద్ద గ్రామ కుల సంఘం భవనానికి రూ.5లక్షలు మంజూరు చేయించినందుకు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు ను శాలువా కప్పి,పూల మొక్క అందజేశారు.నిధుల మంజూరుకు కృషి చేసినందుకు ప్రత్యేకమైన సగరుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే వీణవంక మండలంలోని ఆయా గ్రామాలలో రెడ్డిపల్లి,కొత్తపల్లి,శ్రీరాములపేట, వల్భాపూర్, జమ్మికుంట, హుజురాబాద్ పట్టణాలల్లో సగర సంఘం భవనాలకు భూమి కేటాయించడంతో పాటు ప్రత్యేకమైన నిధులు మంజూరు చేయించాలని వారిని కోరారు.ఈ సందర్భంగా పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షుడు ఏరుకొండ ప్రసాద్ సగర,కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ మండల అధ్యక్షుడు, సగర సంఘం నాయకుడు కొల్లూరి కిరణ్ సగర,కొత్తపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు గుంటి రాజయ్య సగర, సగర సంఘం నాయకులు కుర్మిండ్ల సురేష్ సగర,బొడిపెల్లి కుమార్ సగర,గుంటి శంకరయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సీజేఐ పై దాడి,కి నిరసనగా గంభీరావుపేట బంద్ విజయవంతం



**గంభీరావుపేట అక్టోబర్ 11 (జనం సాక్షి ):**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ఒక్కరోజు బందు జయవంతం చేయాలని మాలల జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం పిలుపుమేరకు ,భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై జరిగిన దాడిని నివసిస్తూ గంభీరావుపేట బంద్ కు పిలుపునివ్వడం జరిగింది. దుకాణదారులు, వ్యాపారులు, కార్మికులు స్వచ్ఛందంగా బందులో పాల్గొని విజయవంతం చేయడం జరిగిందని, ప్రజాస్వామ్య దేశంలో దేనికైనా వాక్ స్వాతంత్రం ఉందని, భారత ప్రజాస్వామ్య ప్రతీకకు ప్రతిరూపమైన న్యాయస్థానంలోనే ప్రధాన్యమూర్తికి రక్షణ లేకుండా పోతే ఎలా? గత 80 సంవత్సరాలుగా దళిత సమాజం ఎన్నో అవమానాలను ఓర్చుకొని ఎన్నో దాడులకు గురైన కానీ ఎన్నడూ ప్రతి దాడులకు దిగలేదని, అలాంటిది ఒక దళిత ప్రధాన న్యాయమూర్తి పై కు అగ్రకుల లాయరు దాడి చేయడంహేయమైన చర్య అని ఇది ప్రజాస్వామ్యానికే మాయని మచ్చ అని, ఈ సందర్భంగా ఈ దాడిని ఖండిస్తున్నాం. రాబోయే కాలంలో అనగారిన వర్గం బలమైన భావజాలంతో ముందుకు వెళ్లి, బహుజన జాతి బలోపేతానికి కృషి చేయాలని, ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని చదివి హక్కులు తెలుసుకున్నట్లయితే ఇలాంటి దాడులను ఎదుర్కొని ముందుకు వెళ్లే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము అనీ శనివారం నిరసన కార్యక్రమానికి సహకరించిన దళిత జై భీములు తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్ ఎగదండి స్వామి మల్యాల రాజ్వీర్ ఏడ బోయిన రాజు మండల జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు అధ్యక్షులు లక్కం బాబు గన్నె నాగరాజు బార ధనరాజ్ బండమీది దేవయ్య శనిగారపు నరేష్ వర్మ టేకుమల్ల రాజు టేకుమల్ల చక్రధర్ తోడేటి సుదర్శన్ నల్ల శ్రీధర్ దారా శివకుమార్ జీడి వంశీ కడారి సందీప్ కలట్ల శ్రీనివాస్ దాసరి చంద్రం ఎగదండి రామస్వామి ఇక్బాల్ బాయి బిస్క సతీష్ టేకుమల రాజనర్స్ ఎగదండి అర్జున్ బండ రాజు ఎగదండి రవి మేడిపల్లి సతీష్ కలట్లా రాములు తదితరులు పాల్గొన్నారు

## సీతారామ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందించాలి




**ఉమ్మడి మేడిపల్లి,అక్టోబర్11(జనంసాక్షి):** మేడిపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామంలో శనివారం రోజు జగిత్యాల జిల్లా సిపిఐ పార్టీ కౌన్సిల్, కార్యదర్శుల సమావేశం లో సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గ్రామంలోని కామ్రేడ్ చింత గింజ నరసయ్య స్తూపం వద్ద ఎర్రజెండాను ఎగురవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కౌన్సిల్ కార్యవర్గ సభ్యుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఆనాటి తరాల చింత కిందినరసయ్య త్యాగాలు నేటి తరాలకు ఆదర్శం కావాలని అన్నారు. చింత కిందినరసయ్య చేనేత కార్మికునిగా సోలాపూర్ లో పనిచేసి ఈ ప్రాంతంలో ఎర్రజెండాను స్థాపించి నా గొప్ప వ్యక్తి అని అన్నారు. ఆనాడు భూస్వాములను,దొరలను ఎదిరించి, అనేకమైన ఆటుపోట్లను భరించి దున్నేవానికి భూమి కావాలని, కార్మికుల జీతాలు పెరగాలని అనేకమైన పోరాటాలు చేసి ప్రజాధరణ పొంది గ్రామానికి సర్పంచ్ గా సేవ చేసిన గొప్ప కామ్రేడ్ అని అన్నారు. సిపిఐ పార్టీ తల్లి లాంటి పార్టీ అని, ఆపరేషన్ కగారును ఆపాలని సిపిఐ పార్టీ ఖండిస్తుందని అన్నారు. వామపక్ష వాదులంతా కలిసి రావాలని కోరారు.ప్రాజెక్టుల్లో భూములు కోల్పోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం విడుదల చేయాలి.దేశయిపేట్ గ్రామంలో సర్వేనెంబర్ 890, 804 సుమారుగా 339 ఎకరాల వ్యవసాయ భూమి మరియు సర్వే నెంబర్ 437 రాజలింగంపేట గ్రామంలో 100 ఎకరాల భూమి సీతారామ ప్రాజెక్టు నష్టపరిహారం లో భాగంగా ఈ గ్రామాలలో వ్యవసాయ రైతుల భూమిని ఫారెస్ట్ వారికి అణ్యక్రాంతంగా అప్పగిన్చినందువలన దీనికి నిరసన తెలియజేయండం జరిగింది, దాదాపు గా 71 రైతులకు రైతు భీమా, రైతు భరోసా గత 6 సంవత్సరాల నుండి రావడం లేదు అని, వడ్లు అమ్మకాలు జరిగేటప్పుడు ఐకెపి,పిఎసిసి సెంటర్ లలో రైతులు వడ్లు అమ్మడానికి ఇబ్బందులు ఎదుర్కొన్ టున్నారని అన్నారు.ఐదుగురి రైతుల కి రైతు బీమా వర్తించలేదు అని రైతు కుటుంబాలు నష్ట పోయినారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జగిత్యాల జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం, పంజలా శ్రీనివాస్, వెన్నసురేష్ కార్యవర్గ సభ్యులు మునుగురు హనుమంతు, సుతారి రాములు,భూమయ్య,ఎండి మొక్రం, శాంతక్క, వెన్నం రాధ, అక్రమ్కౌన్సిల్ సభ్యులు, భవన నిర్మాణ సంఘం ప్రధాన కార్యదర్శి రాంబాబు, దేవదాస్ ప్రజా నాట్య మండలి అధ్యక్షులు బొల్లె లక్ష్మణ్ బొల్లె రాజయ్య,బట్టు రాజయ్య, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# చిరంజీవి వేధింపులు, బెదిరింపులు భరించలేక హత్య



మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలో సంచలనం రేపిన హత్య కేసులో నిందితులను 24 గంటల్లో అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలిస్తున్న మని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ శనివారం వెల్లడించారు. మృతుడు కోట చిరంజీవి రాజయ్య (35) కులం ఎస్సీ నేతకాని, గ్రామం. న్యూ మారేడుపాక అని అతనిని పెంచికలపేటకు చెందిన పొలవైన సంధ్యారాణి భర్త కుమార్, (34), అనవేనా మల్లయ్య, (62), అనవేన నరేష్, (37), పొలవెన కుమార్, (36), పిడుగు చందు, (2 మంథని న్యూస్ 6) సెంటీనరి కాలనీ లో వీరు చిరంజీవి ని శుక్రవారం హత్యచేసి పారిపోతుండగా వారిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి మూడు బైక్ లు, హత్య కు ఉపయోగి ంచిన వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ తెలిపారు. శు క్రవారం 10వ తేదిన మృతుడు కోట చిరంజీవి తమ్ముడైన కోటా రామ్ ఫిర్యాదు మేరకు రామగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారని, సీపీ అంబర్ కిషోర్ ఝా, పెద్దపెల్లి డిసిపి కరుణాకర్ ఆదేశాల మేరకు కేసు దర్యాప్తు లో భాగంగా హత్య కు పాల్పడిన నిందితులను పట్టుకునేందుకు ఏసీపీ రమేష్ ఆధ్వర్యంలో మంథని సీఐ రాజు, గోదావరిఖని 2 టౌన్ సీఐ ప్రసాద్ రావు, రామగిరి ఎస్ ఐ లు టి. శ్రీనివాస్, పి. దివ్య కమాన్ పూర్ ఎస్ఐ ప్రసా ద్, ముత్తారం ఎస్ఐ రవి కుమార్, సిబ్బంది పెంచికల్ పేట ఎక్స్ రోడ్ వద్ద ఉదయం నమ్మదగిన సమాచారం మేరకు ఐఓసీ పెట్రోల్ బంక్ దగ్గర గల మోటార్ సైకిల్ పై వెళ్తుండగా పట్టుకొని వారిని వెంటనే అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి, అరెస్ట్ చేసి శనివారం రిమాండ్ కు తరలిస్తున్నట్లు ఏసీపీ తెలిపారు. ఏసీపీ కథనం ప్రకారం.. మృతుడు కోట చిరంజీవి పోతన కాలనీలో మీ సేవా సెంటర్ ని నడుపుకుంటూ జీవిస్తాడని, ఇతని భార్య 2019లో చనిపోయందని, నిందితురాలు ఒకరోజు పని నిమిత్తం పోతన కాలంలోని మీ సేవకు వెళ్ళినప్పుడు చిరంజీవిని కలిసిందని, అప్పటి నుంచి నిందితురాలికి చిరంజీవి కాల్స్, మెసేజ్ చేసేవాడని, ఆ క్రమంలో మృతుడు నిందితురాలు అంటే ఇష్టమని తనతో ఉంటానని చెప్పి ఒప్పుకొక పోతే చంపుతానని బెదిరించడంతో నిందితురాలు భయపడి అతనితో మాట్లాడేదని, కొంతకాలం తర్వాత అతనితో మాట్లాడక పోవడం, అతని దూరం పెట్టడం చేయడంతో నిందితురాలని, తన భర్తని, తల్లిదండ్రులను చంపుతానని బెదిరించేవాడని, రెండు నెలల క్రితం మృతుడు చిరంజీవి వేధింపులు భరించలేక నిందితురాలు తన భర్తకు విషయం తెలిపిందని, మృతుడు నిందితురాలు భర్తకు ఫోన్ చేసి నిన్ను నీ భార్యని చంపుతానని, మీ పరువు తీస్తా అంటూ బెదిరించేవాడని, నెల రోజుల క్రితం ఊరు లో పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ కూడా నిర్వహించారని, అయినా మృతుడు చిరంజీవి ప్రవర్తనలో మార్పు రాక పోగా నిందితురాలి ఊరు లో అందరితో తన గురించి చెడుగా చెప్తూ పెళ్లి చేసుకున్నానని, అతనితో లేచిపోయిందని చెడుగా చెప్పేవాడని, శుక్రవారం 10 వ తేదీన నిందితురాలు పనిచేసే సెంటినరీ కాలనీ సమైక్య కార్యాలయం వద్దకు చిరంజీవి రావడంతో సంధ్య రాణి భయపడి తన భర్తకు అన్నయ్య కు ఫోన్ చేసి రమ్మనీ చిరంజీవి ఎంత చెప్పినా వినకుండా ఇబ్బంది పెడుతున్నాడని ఎలాగైనా అతని చంపాలని నిందితురాలు అన్న, నాన్న, భర్తతో చెప్పిందని, చిరంజీవి ఆఫీస్ వద్దకి వచ్చి నిందితురాలి తో గొడవ పడుతుండగా అదే సమయంలో అక్కడికి వచ్చిన నిందితురాలి అన్న, భర్త, తండ్రి బావమరిది చిరంజీవితో గొడవపడి చేతులతో కొట్టి చిరంజీవిని ఎలాగైనా చంపాలని ఉద్దేశంతో నిందితురాలు తండ్రి తనతో తీసుకువచ్చిన ఇనుపరాడు, చాకుతో గాయపరచగా, అన్న, బావమరిది అతని గట్టిగా పట్టుకున్నారని, నిందితురాలి తండ్రి చిరంజీవిని చంపాలని ఉద్దేశంతో రాడుతో చాలాసార్లు చిరంజీవి తలపై కొట్టడంతో తలపై బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడని ఏసీపీ తెలిపారు.

# స్వదేశీ వస్తువులు వాడండి అని చెప్పే ప్రభుత్వం కల్లుగీత వృత్తిని ఎందుకు ప్రోత్సహించరు

**యం.వి.రమణ**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 11 (జనం సాక్షి) కల్లుగీత కార్మిక సంఘం కామారెడ్డి జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు ఎస్ వెంకట్ గౌడ్ అధ్యక్షతన ఆర్ఎంబి కార్యాలయంలో జరిగింది.దీనికి ముఖ్య అతిథిగా కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ రాష్ట్ర కార్యదర్శి ఎస్ రమేష్ గౌడ్ పాల్గొని ప్రసంగించారు.దేశీయ వస్తువులనే వాడండని ప్రధాని మోడీ చెబుతున్నారని ప్రకృతి పానీయం నీరా మరియు కల్లును ఎందుకు ప్రోత్సహించడం లేదని రమణ అన్నారు.సాఫ్ట్ డ్రింకులను ఉత్పత్తి చేసే బడా కార్పొరేట్ కంపెనీలు కోట్లాది రూపాయలు ప్రజల నుండి దండుకుంటున్నాయని అన్నారు. ఇన్ని ఏండ్ల లో కేంద్ర బిజెపి సర్కార్ ఒక్క పథకమైనా గీత కార్మికుల సంక్షేమానికి ప్రవేశపెట్టిందా అని ప్రశ్నించారు. తామే పెంచిన జీఎస్టీ ని తగ్గించి ప్రజలు పండుగ చేసుకోండని ప్రధాని అంటున్నారు.నిరుపేదలైన వారందరికీ ఇంటికి 20 లక్షలు ఇవ్వండి అప్పుడు సంబరంగా పండుగ చేసుకుంటామని అన్నారు.స్వయం సహాయక సంఘాల సభ్యులని కోటీశ్వరులను చేస్తామంటున్నారు కల్లుగీత సొసైటీ సభ్యులు స్వయం పోషకంగా జీవిస్తున్నారు కదా వీరి గురించి ఎందుకు ఆలోచించరని వారు ప్రశ్నించారు.వృత్తిని ఆధునికరించి,నీరా తాటి ఈత ఉత్పత్తులను ప్రోత్సహించి యువతీ యువకులకు ఉపాధి కలిగించే ఆలోచన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేయాలని అన్నారు.రాష్ట్ర కార్యదర్శి సిరిపురం రమేష్ మాట్లాడుతూ వృత్తి చేసే వారందరికీ కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని. పెండింగ్ ఎక్స్గ్రేషియా డబ్బులు వెంటనే విడుదల చేయాలన్నారు.చెట్ల పెంపకానికి సొసైటీ కి ఐదు ఎకరాల చొప్పున భూమి ఇచ్చి హైబ్రిడ్ తాటి ఈత వనాలు పెంచాలని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా నందనంలో నీరా తాటి ఈత ఉత్పత్తుల కేంద్రాన్ని ప్రారంభించాలని ప్రతి జిల్లాలో ఈ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని,కల్తీ కల్లు పేరు తోటి కల్లు దుకాణాలపై ఎక్సైజ్ అధికారులు చేస్తున్న దాడులను వెంటనే ఆపాలని రైతు బీమా తరాలోనే గీత కార్మికులందరికీ గీతన్న భీమా ను అమలు చేయాలని అన్నారు,జిల్లా అధ్యక్షులు ఎస్. వెంకట్ గౌడ్ మాట్లాడుతూ ఈనెల 19 న కల్లు గీత కార్మిక సంఘం 68వ వార్షికోత్సవాలు నిర్వహించి,అన్ని మండల మహాసభలు నిర్వహించి నవంబర్ 11న జిల్లా మహాసభ నిర్వహిస్తామని, ఈయొక్క మహాసభల్లో కల్లు గీత కార్మికులు గౌడ సోదరులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు యాదగిరి గౌడ్,రవీందర్ గౌడ్, శంకర్ గౌడ్,,మోహన్ గౌడ్, కార్యదర్శులు రమేష్ గౌడ్, రాజా సోషల్ మీడియా కన్వీనర్ సురుగు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**గంభీరావుపేట అక్టోబర్ 11 (జనం సాక్షి):**గంభీరావుపేట మండల కేంద్రంలోని, గోరంటాల కొత్తపెల్లి గ్రామంలో శనివారం రోజు ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించారు, డీఎస్ఓ చంద్ర ప్రకాష్, డి సీఓ రామకృష్ణ, సి ఓ రాజిరెడ్డి, వైస్ చైర్మన్, రామాంజనేయులు, మార్కెట్ కమిటీ చైర్మన్, కొమ్మిశెట్టి విజయ తిరుపతి, లక్ష్మణ్ వంగసురేందర్, డైరెక్టర్, వంగ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 11, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ఆధ్వర్యంలో శనివారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలైన కిషన్‌దాస్‌పేట, కోరుట్లపేట కేంద్రాలను సంఘ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, డిసిఎస్ఓ చంద్ర ప్రకాశ్, డిసిఓ టి. రామకృష్ణ, ఏఎంసి చైర్మన్ సాబేర బేగం చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు సెంటర్లో రైతులు తమ ధాన్యాన్ని అమ్మి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర ఏ గ్రేడ్‌కు 2389 రూ, బి గ్రేడ్‌కు 2369 రూపాయలు పొందాలన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ వైస్ చైర్మన్ జంగిటి సత్తయ్య, దొమ్మటి నర్సయ్య, డైరెక్టర్లు నేవూరి వెంకట నర్సింహారెడ్డి, గంద్ర ప్రభాకర్‌రావు, ఏఎంసి వైస్ చైర్మన్ గుండారి రాంరెడ్డి, ఏఎంసి డైరెక్టర్ గంట లక్ష్మి – బుచ్చగౌడ్, నాయకులు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, కోరుట్లపేట మాజీ సర్పంచ్ మేడిపల్లి దేవానందం, మెండే శ్రీనివాస్, చెన్ని బాబు, సింగరపు మధు, ఎడ్ల రాజ్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిని పరామర్శించిన కేకే మహేందర్‌రెడ్డి



**ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 11, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని హరిదాస్‌నగర్ గ్రామా నికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వంగ మల్లారెడ్డిని శనివారం సిరిసిల్ల ని యో జకవర్గం ఇంచార్జీ కేకే మహేందర్‌రెడ్డి పరామర్శించారు. గత వారం రోజుల నుండి మల్లారెడ్డి అనారోగ్యానికి గురై తీవ్ర అస్వస్థకు గురికాగా కరీంనగర్‌లో చికిత్స పొందుతూ ఇంటికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న మహేందర్‌రెడ్డి ఆయనను పరామర్శించి ఆరోగ్యంపట్ల శ్రద్ధవహించాలని సూచించారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గుండాటి రాంరెడ్డి, నాయకులు చిర్రం పరుశరాములు, మెండే శ్రీనివాస్, చెరుకు ఎల్లయ్య, మూర్తి వెంకటేష్, రాజయ్య, రొడ్డ రామచంద్రం, పడగల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# చుంచు జితేందర్ ను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



**ముస్తాబాద్ అక్టోబర్ 11( జనం సాక్షి):**ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన చుంచు మల్లయ్య సునంద దేవి దంపతుల , పెద్ద కుమారుడు జితేందర్ చిన్నప్పటినుండి ప్రభుత్వ పాఠశాలలో కష్టపడి చదివి పుట్టిన ఊరును విడిచి ఒక పట్టుదల కృషితో స్టేట్ ల్యాంకు సబ్ రిజిస్ట్రేషన్ అధికారిగా ఉద్యోగం సాధించిన సందర్భంగా మొదటిసారి తన పుట్టింటికి రావడంతో బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు బొంపల్లి సురేందర్ రావు ఆధ్వర్యంలో భారీ ఎత్తున సన్మానించారు, ఈ సందర్భంగా సురేందర్ రావు మాట్లాడుతూ పుట్టిన గ్రామానికి తల్లిదండ్రులకు పేరును రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చిన.చుంచు జితేందర్ ముస్తాబాద్ కు ఒక సబ్ స్టేషన్ ఆఫీసర్ కావడం మాకెంతో సంతోషదగ్గ విషయమని అభినందించారు, మండల ప్రజల తరఫున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎద్దండి నరసింహారెడ్డి చెవుల మల్లేష్ యాదవ్, మెంగని మనోహర్,శీలం స్వామి గూడూరు భరత్, పూస బాలయ్య, కూడా శ్రీనివాస్, వకీల్ కొల్లూరు శేఖర్, శీలం వెంకటేష్, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన చైర్మన్ తలరిరాణి



**ముస్తాబాద్ అక్టోబర్ 11 (జనం సాక్షి):** ముస్తాబాద్ మండలం గన్నె వారి పల్లె, సేవాలాల్ తండ గ్రామాలలో పోతుగల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తలారి రాణి నర్సింలు ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటూ కొనుగోలు కేంద్రాలను మండలంలో ప్రారంభించడం జరిగింది. రైతులు దలార్ల మాటలు నమ్మొద్దు. ప్రభుత్వం ఇస్తున్నటువంటి గిట్టుబాటు ధరకు మీ గ్రామాలలో ఏర్పాటు చేసినటువంటి కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించి విక్రయించాలని రైతులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటూ 500 బోనస్ అందిస్తుంది. రైతు బంధువు రైతు బీమా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ కాలను ప్రవేశపెట్టడం జరిగింది ఇందిరమ్మ రాజ్యంలో బడుగు బలహీన వర్గాలకు సేవ చేయలేని ఒక సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఈసారి, గన్నవారిపల్లె నర్సింలు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తలారి నర్సింలు, డైరెక్టర్లు గ్రామస్తులు అమాలి నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రమాదవశాత్తు చెక్ డ్యాంలో జారిపడిన వ్యక్తి మృతి



**తంగళ్ళపల్లి అక్టోబర్ 11(జనం సాక్షి).** తంగళ్ళపల్లి మండలం,కస్బే కట్కూర్ గ్రామంలో మానేరు నదిలోని చెక్ డ్యాంలో ప్రమాదవశాత్తు జారిపడిన లాల రాజు (42)మృతి చెందాడు. స్థానికులు గమనించి ఆ వ్యక్తిని కాపాడేందుకు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. గ్రామస్తులు జాలర్ల సహాయంతో నీటిలో మునిగిపోయిన బయటకు తీశారు. రాజు మృతితో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడు కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతనికి భార్య రజిత, ఇద్దరు కుమారులు ఉన్నారు. నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.సంఘటన స్థలానికి ఎస్సై ఉపేంద్ర చారి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం



**మంథని, (జనంసాక్షి) :** వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని ఆర్ ఎస్ఎస్ సామల కిరణ్ జి పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్స వాలలో భాగంగా ఆర్ ఎస్ ఎస్ కమాన్ పూర్ ఖండ ఆధ్వర్యంలో పద సంచలన్ నిర్వహిం చారు. కమాన్ పూర్ పుర వీధుల గుండా సంఘ కార్యకర్తలు ఘన వేష లో, ఘోష్ నిర్వహించారు. సామల కిరణ్ జి మాట్లాడుతూ 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు.హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ ఖండ కార్యవహ్ బత్తుల సమ్మన్న, గుండేటి దిలీప్ జంగపల్లి రాజేష్, తణుకు సుధాకర్, మచ్చగిరి రాము, మల్లారపు అరుణ్ కుమార్, జంగపల్లి సారయ్య,మట్ట శంకర్, జంగపల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అజిత్ మొక్కజొన్న క్షేత్ర ప్రదర్శన!




**రాయికల్ అక్టోబర్ 11 (జనం సాక్షి)!** రాయికల్ మండలం బోర్నపల్లి గ్రామంలో అజిత్ కంపెనీ మొక్కజొన్న సాగు చేసిన రైతు కొంతం రవీందర్ మొక్కజొన్న గోల్డి రకంపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి కంపెనీ రీజినల్ మేనేజర్ టి సురేష్ పాల్గొని ఈ రకం అధిక దిగుబడి మరియు మంచి రంగుని కలిగి అన్ని కంకులు పెద్దగా సమానంగా సన్నని బెండును కలిగి ఉంటుందని తెగుళ్లను తట్టుకుంటుందని వివరించడం జరిగింది ఈ కార్యక్రమానికి కంపెనీ డీలర్ శ్రీలత ఆగ్రో ఏజెన్సీస్ రాయికల్ మరియు మిగతా డీలర్లు కంపెనీ ప్రతినిధులు వి గోపాల్ రెడ్డి బి రాములు టి పరశరాములు వివిధ గ్రామాల రైతులు దాదాపు 200 మంది రైతులు పాల్గొని హర్షం వ్యక్తం చేయడం జరిగింది.

# ఆమె నేత్రాలు సజీవం..మరో ఇద్దరి అంధులకు చూపు

### బ్రెయిన్ స్ట్రోక్‌తో మహిళ మృతి



యైటింక్లయిన్ కాలని అక్టోబర్ 11 (జనంసాక్షి) : కార్పోరేషన్ పరిధిలోని 8వ కాలనిలోని ఎస్‌టీ2-2041 క్వార్టర్‌లో నివసించే జోగు కొమరమ్మ (48) రాత్రి బ్రెయిన్ స్ట్రోక్‌తో మరణించగా ఆమె కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోదించారు. కొమరమ్మ నేత్రాలను దానం చేస్తే, ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చని కుటుంబ సభ్యులకు, సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి సీహెచ్. లింగమూర్తి అవగాహన కల్పించారు. అక్కడే ఉన్నటువంటి ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ మెంబర్ గద్దం తిరుపతి, సదాశయ సభ్యులు కుమార్ ఒప్పించగా దుఃఖంలో కూడా స్పందించి కొమరమ్మ నేత్రాలను దానం చేయడానికి భర్త సారయ్య, ఆమె కుమారులు వంశీకృష్ణ, అరుణ్ కుమార్, కూతురు ప్రగతి అంగీకారం తెలిపారు. మృతుని నేత్రాలను ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సేకరించి హైదరాబాదుకు తరలించారు. కాగా ఆమె భర్త సారయ్య ఓసీపీ-1లో జనరల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తు కాలనిలో ఎస్‌టీ2-2041 క్వార్టర్‌లో నివాసం ఉంటున్నారు. ఈ కార్యక్రమంలో సదాశయ సలహాదారులు మాజీ కార్పొరేటర్ మారెల్లి రాజిరెడ్డి, సదాశయ పట్టణ అధ్యక్షులు వెల్డి ఆనంతరాములు, మాజీ కార్పొరేటర్ మందల కిషన్ రెడ్డి, యోగేష్ ప్రకాష్ పాల్గొని నేత్రదాతకు ఘనంగా నివాళులు అర్పించారు. విషాదంలో కూడా ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించడానికి కొమరమ్మ నేత్రాలను దానం చేయడానికి అంగీకారం తెలిపిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు టీ. శ్రవణ్ కుమార్, సానా రామకృష్ణారెడ్డి, నూక రమేష్, వెల్డి కవిత, ఓసీపీ-1 ఇంజనీర్ రాజు అభినందించారు.

## కంపెనీ స్థాయి కల్చరల్ పోటీలకు ఎంపికైన ఆర్జీ-2 కళాకారులు



**యైటింక్లయిన్ కాలని అక్టోబర్ 11 (జనంసాక్షి) :** ఆర్జీ-2 ఏరియా వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక సిఈఆర్ క్లబ్‌లో ఆర్జీ-1, 2 ఏరియాలకు సంబంధించిన కళాకారుల ఎంపిక పోటీలు జరిగాయి. ఈ పోటీలలో ఆర్జీ-2 ఏరియా పలువురు కళాకారులు ఎంపికైనారు. కర్ణాటక సంగీతంలో వంశీ నాయక్, గజల్ విభాగంలో బంభక్ రాకేష్, జానపద గీతంలో కనకం రమణయ్య, గిటార్ విభాగంలో దుర్గా కోటి, మౌత్ ఆర్గాన్లో అదిల్ మొహమ్మద్, హాస్యవల్లరిలో నీలం మదన్మోహన్, ఫ్లూటు విభాగంలో గీస రామారావు, జానపద బృంద నృత్యంలో కనకం రమణయ్య బృందం ఎంపికైనారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా సింగరేణి విశ్రాంత కళాకారులు ప్రజానాట్య మండలి సీనియర్ కళాకారులు కవంపల్లి స్వామి, కాశీపాక రాజమౌళి వ్యవహరించారు. ఈ ఎంపిక పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆర్జీ-1 సెక్యూరిటీ విభాగం అధికారి వీరారెడ్డి మాట్లాడుతూ కళాకారులు ఎక్కువ సాధన చేసి కంపెనీ స్థాయిలో అధిక బహుమతులు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-1,2 క్రీడా సూపర్వైజర్లు రమేష్ కుమార్, నరేందర్ రెడ్డితోపాటు కోఆర్డినేటర్లు సత్యనారాయణ, కిషోర్లు పాల్గొన్నారు.

## గల్ఫ్‌లో రోడ్డు ప్రమాదం మృతి చెందిన శ్రీకాంత్ మృతదేహం ఇంటికి

**గంభీరావుపేట అక్టోబర్ 11 (జనం సాక్షి):** ఉపాధి కోసం గల్ఫ్ బాట పట్టిన యువకుడు రోడ్డు చెందడంతో రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండ లంలోని ముస్తఫానగర్ గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన దోమకొండ శ్రీకాంత్(26) గతంలో ఒకసారి దుబాయ్ వెళ్లి వచ్చారు. తిరిగి 10 నెలల క్రితం మళ్లీ దుబాయ్ వెళ్లారు. నాలుగు రోజుల క్రితం అక్కడ జరిగిన రోడ్డు ప్రమా దంలో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స పొందుతూ ఈనెల 7న మృతిచెం దాడు. శనివారం రోజు మృతదేహం రావడంతో కుటుంబంలో రోదనలు మిన్నంటాయి.ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు





## మానవ హక్కుల వేదిక సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

**జమ్మికుంట, అక్టోబర్ 11 (జనం సాక్షి):** హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తేదీ 12 రోజున జరిగే మానవ హక్కుల వేదిక ఉభయ రాష్ట్రాల స్థాయి బాలగోపాల్ 16 వ స్మారక సమావేశపు గోడపత్రికను కరీంనగర్ జిల్లా మానవ హక్కుల వేదిక సహాయ కార్యదర్శి అచ్యుత్ కుమార్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు శనివారం జమ్మికుంటలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మానవ హక్కుల వేదిక జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ అచ్యుత్ కుమార్ మాట్లాడుతూ మానవ హక్కుల రంగంలో బాలగోపాల్ మూడు దశాబ్దాల పాటు విశేష కృషి చేసిన విషయం తెలుగు సమాజం ఇంకా మరిచిపోలేదని అన్నారు. బాలగోపాల్ తన ఆలోచన విధానం,కార్యాచరణ ద్వారా మానవ హక్కులు అందరూ తమ ఆర్థిక, సామాజిక, లింగ స్థితిగతులతో సంబంధం లేకుండా అనుభవించే సమాజం కొరకు ఆరాటపడ్డారన్నారు.అలాగే 12వ తారీకు ఆదివారం రోజున హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జరిగే బాల గోపాల్ స్మారక సదస్సుకు హక్కుల అభిమానులందరూ హాజరు కావాలని వారు కోరారు.

## రాష్ట్రమున్నూరు కాపు సభ్యత్వ కార్డు పంపిణీ చేసిన.. ఎంపీ వాద్దిరాజు రవిచంద్ర పటేల్



**గంభీరావుపేట అక్టోబర్ 11 (జనం సాక్షి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్, , రాష్ట్ర మున్నూరు కాపు ఆర్గనైజింగ్ సెక్రెటరీ కూర సురేష్ పటేల్ , వారి సంఘ సభ్యులు శనివారం రోజు, పుట్టం పురుషోత్తం రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు మేరకు, ఎంపీ వాద్దిరాజు రవిచంద్ర చేతుల మీదుగా, శనివారం రోజు, తన కార్యాలయంలో మున్నూరు కాపు ఐడి "కార్డుల "పంపిణీ చేసినారు, ఆయన మాట్లాడుతూ, మున్నూరు కాపులు అన్ని విధాల ఎదగాలని, కోరారు, మున్నూరు కాపురాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ, మున్నూరు కాపులు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, రాష్ట్రంలో కాపుల కోసం ఎంత దూరమైనా వస్తానని, కాపుల అభివృద్ధి నా లక్ష్యమని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో, ఎంపీ తోపాటు, రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర మున్నూరు కాపు ఆర్గనైజేషన్ సెక్రెటరీ కూర సురేష్ పటేల్, ఛత్రపతి శివాజీ మున్నూరు కాపు ప్రధాన కార్యదర్శి, పల్లె శ్రీనివాస్ పటేల్, కొట్టె వెంకటేష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు

# బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలను విడుదల చేయకుంటే



## ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

## విద్యార్థి సంఘాల జేఏసీ చైర్మన్ డి నాగరాజు

**బోధన్, అక్టోబర్ 11 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విద్యార్థి సంఘాల జేఏసీ చైర్మన్ డి నాగరాజు, కన్వీనర్ ఆర్ గౌతమ్ కుమార్ లు మాట్లాడుతూ, ప్రైవేటు విద్యాసంస్థల్లో ఎస్సీ ఎస్టీ పేద విద్యార్థులు విద్యను అభ్యసించడం కొరకు బెస్ట్ అవైలబుల్ స్కీమ్ తీసుకువచ్చారని ఒక్కో విద్యార్థికి హాస్టల్ విద్యార్థులకు సంవత్సరానికి 42 వేల రూపాయలు , డేస్ కాలర్ విద్యార్థులకి 25వేల రూపాయల చొప్పున ప్రభుత్వం చెల్లించాల్సి ఉండగా గత నాలుగు సంవత్సరాల నుండి ప్రైవేట్ విద్యా సంస్థలకు చెల్లించాల్సిన బకాయిలు కోట్ల రూపాయలు పెండింగ్లో ఉండడంతో దసరా నుండి తరగతి గదిలోకి విద్యార్థులని అనుమతి ఇవ్వకుండా ప్రైవేట్ విద్యాసంస్థలు చేతులెత్తేసిన దుస్థితి ఏర్పడిందని వారు పేర్కొన్నారు, అనేకసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన స్పందించకపోవడం చాలా బాధాకరమన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా పేద విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని వారు ఆవేదన వ్యక్తపరిచారు వెంటనే రాష్ట్రవ్యాప్తంగా అవైలబుల్ స్కీం కింద చదువుతున్న విద్యార్థుల బకాయిలను తక్షణమే ప్రభుత్వం చెల్లించాలని విద్యార్థి సంఘాల జేఏసీ తరపున డిమాండ్ చేశారు. విద్యార్థులకు అన్యాయం జరిగితే చూస్తూ సహించేది లేదని వారు తేల్చి చెప్పారు. ఇప్పటికైనా సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి ఈ సమస్యకు పరిష్కారం చేయాలని లేని పక్షంలో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ లు సంజయ్ , ప్రశాంత్ నాయకులూ కిరణ్, రాజన్న, హన్మాండ్లు పాల్గొన్నారు.

# బీడీ మార్కెట్ ను ఎంఎన్ సీలకు అప్పజెప్పే కుట్ర చేస్తున్న కేంద్ర ప్రభుత్వం బి. మల్లేష్



**బోధన్, అక్టోబర్ 11 ( జనంసాక్షి ) :** కేంద్రంలో మోదీ నాయకత్వంలోని బీ జే పీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా కోటిన్నర మందికి ఉపాధిని కల్పిస్తున్న బీడీ మార్కెట్ ను మల్టీ నేషనల్ కంపెనీలకు అప్పజెప్పే పెద్ద కుట్రను చేస్తున్నదని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (టీ యూ సీ ఐ ) నిజామాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు బి. మల్లేష్ మండిపడ్డారు. శనివారం నాడు బోధన్ పట్టణంలో బీడీ కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో బి. మల్లేష్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో రెండున్నర లక్షల మంది, తెలంగాణ రాష్ట్రంలో ఏడు లక్షల మంది, దేశవ్యాప్తంగా 60 లక్షల మంది బీడీ కార్మికులు 40 లక్షల మంది పొగాకు పండించే రైతులు, 50 లక్షల మంది తునికాకు తెంపే కార్మికులు మొత్తం కోటిన్నర మంది బీడీ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారని, అయితే కేంద్రంలోని మోదీ ప్రభుత్వం బీడీలు త్రాగడం మూలంగా క్యాన్సర్ వస్తుందని బీడీ కట్టలపై పుర్రె, ఎముకల గుర్తులను ముద్రించాలంటూ ఇంకా అనేక ఆంక్షలు విధించడం మూలంగా,కోప్టా చట్టాన్ని తీసుక రావడం మూలంగా బీడీల మార్కెట్ తగ్గుతున్నందున బీడీలు చేసే కార్మికులకు సగం పని మాత్రమే దొరుకుతున్నందున వారి కుటుంబాలు గడవడం కష్టమవు తుందని అర్ధాకలితో అల్మటిస్తున్నారని బి. మల్లేష్ ఆవేదన వ్యక్తం చేశారు. బీడీ కార్మికులకు ఎలాంటి ప్రత్యామ్నాయ ఉపాధి అవకా శాలను చూపించకుండానే బీడీ మార్కెట్ ను బడా బడా కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే ప్రయత్నాలు చేస్తున్నారని బి మల్లేష్ తీవ్రంగా విమర్శించారు. దేశంలో వ్యవసాయ రంగం తర్వాత ఉపాధిని కల్పిస్తున్న పరిశ్రమ బీడీ పరిశ్రమనేనని ప్రభుత్వం నుండి నయా పైసా పెట్టుబడి లేకుండా ప్రభుత్వానికే ఆదాయాన్ని కల్పిస్తున్నటువంటి పరిశ్రమలోని కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధిని చూపించకుండా అందులో పని చేసే కార్మికులు ఉపాధిని కోల్పోయి రోడ్డున పడే విధానాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని బి. మల్లేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం. రాములు, కవిత,రూప, అనిత, నాగరాణి, సావిత్ర,కవితా, సురేఖ, భాగ్యలక్ష్మి, భానూబీ, శశిరేఖ, అలేఖ్య, జ్యోతి మరియు బీడీ కార్మికులు పాల్గొన్నారు.

# పద్మశాలీల అలయ్ బలయ్ కి కుటుంబ సమేతంగా హాజరు కావాలి

**ఆర్మూర్,అక్టోబర్ 11(జనంసాక్షి):** ఆర్మూర్ క్షత్రియ ఫంక్షన్ హాల్ లో ఆర్మూర్ పట్టణ పద్మశాలిలబి అలయ్ బలయ్ కార్యక్రమానికి కుటుంబ సమేతంగా హాజరు కావాలని ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్ అన్నారు.పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు మ్యాక మోహన్ దాస్ ఆధ్వర్యంలో రాజశేఖర్ ను ఆహ్వానించారు, ఫౌండేషన్ తరపున అన్న దాన కార్యక్రమానికి ముందుకు రావడం రాజశేఖర్ ను అభినందించారు,పట్టణ పద్మశాలి సంఘ ప్రతినిధులను ఫౌండేషన్ కార్యాలయానికి సాదరంగా ఆహ్వానించారు,పట్టణ పద్మశాలి సంఘం నేతలు రావడం నాకు ఆనందదాయకం అని పద్మశాలి కార్యక్రమాలకు తను ఎప్పుడూ అండగా ఉంటానని రాజశేఖర్ హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మ్యాక మోహన్ దాస్,కార్యదర్శి కొక్కుల రమాకాంత్, సర్వ సమాజ సంఘ సభ్యులు ఐడియా సాగర్, పట్టణ రెండవ సంఘం అధ్యక్షులు బండి అనంత రావు,ఎల్ ఐసి భాస్కర్,ప్రభాకర్, ఇతర పద్మశాలి ప్రముఖులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### బీర్కూర్ ఏఎంసీ చైర్ పర్సన్ దుర్గం శ్యామల శ్రీనివాస్



**నిజామాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 11 (జనం సాక్షి)** :కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వచ్చే ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకో వాలని బీర్కూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ దుర్గం శ్యామల శ్రీనివాస్ అన్నారు. కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలో గల వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో శనివారం భారత దేశ ప్రధాన మంత్రి ఉపన్యాసాన్ని మార్కెట్ కమిటీ పాలక వర్గం, సిబ్బందికి చూయించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి ధన్ - ధన్య వ్యవసాయ పథకం మరియు పప్పు ధాన్యాల స్వావలంబన మిషన్ ప్రారంభం, అదేవిదంగా వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి, పశుసంవర్ధక, మత్స్య మరియు ఆహార ప్రాసెసింగ్ రంగానికి చెందిన 1100 కి పైగా ప్రాజెక్టుల ప్రారంభోత్సవం మరియు శంకుస్థాపనకార్యక్రమాలను వీక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే వరిధాన్యాన్ని విక్రయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ యామ రాములు, కార్యదర్శి , సిబ్బంది లింగం గౌడ్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

# డాక్టర్ ఏగోలపు సదయ్య గౌడ్ కు జాతీయ ఉత్తమ నంది అవార్డు అందజేత




**సుల్తానాబాద్,అక్టోబర్ 11(జనంసాక్షి)** : ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గత 21 సంవత్సరాల నుండి చేస్తున్న సేవాకార్యక్రమాలకు గాను కరోన విపత్కర సమయంలో చేసిన సేవలను గుర్తించి శనివారం, హైదరాబాద్ లోని పొట్టి శ్రీరాములు యూనివర్శిటీ లో మాక్ష్ గ్లోబల్ ఫౌండేషన్ డైరెక్టర్ చెరిపెల్లి దినేష్, ఆధ్వర్యంలో నిర్వహించిన సౌత్ ఇండియా అవార్డ్స్ - 2025 కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్సీ డాక్టర్ అద్దంకి దయాకర్,నల్ల బాబు, న్యూస్ రిపోర్టర్ రజిని నాయుడు ,వేముల స్వాతి గార్ల చేతుల మీదుగా ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు డాక్టర్ ఏగోలపు సదయ్య గౌడ్ కు జాతీయ ఉత్తమ నంది అవార్డు ప్రశంస పత్రం ఇచ్చి శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ట్రస్టు అధ్యక్షుడు డాక్టర్ ఏగోలపు సదయ్య గౌడ్ మాట్లాడుతూ కరోన విపత్కర సమయంలో చేసిన సేవలను, గత 21 సంవత్సరాల నుండి చేస్తున్న సేవలను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేసిన మక్ష్ గ్లోబల్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చెరిపెల్లి దినేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజనా కార్యక్రమాన్ని వీక్షించిన రైతులు



**సుల్తానాబాద్,అక్టోబర్ 11(జనంసాక్షి)** : రైతు సోదర సోదరీమణులకు రూ. 42,000 కోట్లు విలువైన వ్యవసాయ పథకాలను రూపొందిస్తూ జాతీయ స్థాయిలో ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజనా కార్యక్రమాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమానికి శనివారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు రైతులతో కలిసి వీక్షించారు. అన్నదాతల గౌరవం, సమృద్ధి భారత్ నిర్మాణం కోసం పీఎం ధన్-ధాన్య యోజన, దళహన్ ఆత్మనిర్భర్ మిషన్, వ్యవసాయ అవసర సదుపాయాలు, పశుసంవర్ధక, మత్స్యపాలన, ఆహార ప్రాసెసింగ్ రంగాలకు సంబంధించిన 1100కి పైగా పథకాలను ప్రధాని మోదీ ప్రారంభించి శిలాన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి ఎస్. మనోహర్, డైరెక్టర్లు బొజ్జ మల్లయ్య, బావు రాజేందర్, అప్పాల తిరుమల, పాపని లక్ష్మినారాయణ, బండ శంకర్, ఇల్లందుల శ్రీనివాస్, మార్కెట్ సిబ్బంది తోపాటు రైతులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత సహాయకులు రమేష్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే విజయ రమణారావు



**సుల్తానాబాద్,అక్టోబర్ 11(జనంసాక్షి)** : పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తనవ్యక్తిగత సహాయకులు (పి,ఏ)చొప్పరి రమేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే విజయరమణారావు శనివారం తన నివాసంలో, శుభాకాంక్షలు తెలిపిన అనంతరం కేక్ తినిపించారు .శాలువాతో రమేష్ ను సన్మానించారు.ఈ సందర్భంగా వ్యక్తిగత సహాయకులు చొప్పరి రమేష్ ఎమ్మెల్యే విజయ విజయ రమణారావు ఆశీర్వాదం తీసుకున్నారు.

# బీఎస్పీ సాలూర మండల అధ్యక్షులుగా వాగ్మారే జ్ఞానేశ్వర్

**బోధన్, అక్టోబర్ 11 ( జనంసాక్షి ) :** బీఎస్పీ సాలూర మండల అధ్యక్షులుగా వాగ్మారే జ్ఞానేశ్వర్ ను నియమించారు. బహుజనుల కోసం బహుజన సమాజ్ పార్టీ చేస్తున్నటువంటి కార్యక్రమాలకు ఆకర్షితులై బీఎస్పీ పార్టీ సీనియర్ లీడర్, మందర్న గ్రామానికి చెందిన జ్ఞానేశ్వర్ నేడు రాష్ట్ర ఈసీ మెంబెర్ నీరడి ఈశ్వర్, జిల్లా అధ్యక్షులు సింగడే పాండు, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరివెసు సంతోష్ అసెంబ్లీ ఇంచార్జి నీరడి రవిల ఆధ్వర్యంలో బీఎస్పీ పార్టీలో చేరగా ఈ సందర్బంగా ఆయనను సాలూర మండల బీఎస్పీ పార్టీ అధ్యక్షులుగా నియమిస్తున్నట్లు బోధన్ నియోజకవర్గం అసెంబ్లీ అధ్యక్షులు దాడి రమేష్ దాస్ తెలిపారు.



# రోడ్డుపై గుంత.. లేదు ఇక చింత

## రోడ్డుపై మట్టితో గుంతల ను పూడ్చిన లంక మల్లేశం

**రామడుగు(జనంసాక్షి):** రామడుగు మండలం రామచంద్రపురం నుంచి గుండి వెళ్లే మార్గంలో గల ఆర్టీసీ బస్ స్టాప్ సమీపంలో గత పది రోజుల క్రితం నడిరోడ్డుపై ఒక గుంత పడింది. వాన దారులు, పాదాచార్యులు ఈ గుంత వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇటీవల ఇద్దరి ద్విచక్ర వాహనదారులు రోడ్డుపై ఉన్న గుంత వల్ల ప్రమాదాల గురయ్యారు. సమస్యను గుర్తించిన స్థానిక నివాసి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు లంక మల్లేశం మట్టితో గుంతలు పూడ్చి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకున్నారు.

## కార్మిక చట్టాలు..సంక్షేమంపై వ్యాసాలపై అవగాహన పెంచుకోవాలి



## జీడీకే.వన్ ఇంక్లయిన్‌లో మాస పత్రిక విడుదల ఏఐటీయూసీ నాయకులు

**గోదావరిఖని, జనంసాక్షి :**దేశంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది ఏఐటియుసి మాత్రమేనని, పోరాటాల ద్వారానే కార్మికుల హక్కులు సాధించిన ఘనత ఏఐటియుసి కి ఉందని, కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆర్జీ-1బ్రాంచి ఉపాధ్యక్షులు సంకె అశోక్ పేర్కొన్నారు.శనివారం జిడికె.వన్ ఇంక్లయిన్‌లో సెప్టెంబర్ నెలకు సంబంధించిన ఏఐటియుసి మాసపత్రికను ఆయన ఏఐటియుసి పిట్ కమిటీ నాయకులతో కలిసి విడుదల చేశారు.ఈ పత్రికలో వస్తున్న వ్యాసాలను కార్మిక వర్గం చదివి అవగాహన పెంచుకొని ఆదరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ.వన్ బ్రాంచి ఉపాధ్యక్షులు సంకె అశోక్, పిట్ సెక్రటరీ మానాల శ్రీనివాస్, నాయకులు కలవేణి రాజేష్, సిర్ర మల్లికార్జున్, నేరెళ్ళ తిరుపతి, కొప్పుల లింగయ్య, ఎం.దేవేందర్ రెడ్డి, పి.రమేశ్ గౌడ్, జి.శంకరయ్య, పడాల కనకరాజు, ఎర్రగొల్ల చేరాలు తదితరులు పాల్గొన్నారు.

# కల్చరల్ పోటీలకు ఎంపికైన కళాకారులు



**గోదావరిఖని, జనంసాక్షి :**వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ (డబ్ల్యు పీఎస్‌జీ) ఆర్జీ-వన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక సీ ఈఆర్ క్లబ్‌లో ఆర్జీ-వన్ అండ్ టూ ఏరియాలకు సంబంధించిన కళాకారులకు ఎంపిక పోటీలు జరిగాయి. పోటీలలో ఆర్జీ-టూ కళాకారులు ఎంపికయ్యారు.కర్ణాటక సంగీతంలో వంశీనాయక్, గజల్ విభాగంలో బంభక్ రాకేష్, జానపద గీతంలో కనకం రమణయ్య, గిటార్ విభాగంలో దుర్గా కోటి, మౌత్ ఆర్గాన్లో అదిల్ మొహమ్మద్, హాస్యవల్లరిలో నీలం మదన్మోహన్,ఫ్లూటు విభాగంలో గీస రామారావు, జానపద బృంద నృత్యంలో కనకం రమణయ్య బృందం ఎంపికయ్యింది.పోటీలకు న్యాయ నిర్ణేతలుగా సింగరేణి విశ్రాంత కళాకారులు, ప్రజానాట్యమండలి సీనియర్ కళాకారులు కవంపల్లి స్వామి,కాశీపాక రాజమౌళి,వ్యవహరించినారు.ఉత్సవాలకు అతిధిగా హాజరైన ఆర్జీ-1 సెక్యూరిటీ విభాగం అధికారి వీరారెడ్డి మాట్లాడుతూ కళాకారులు ఎక్కువ సాధన చేసి కంపెనీ స్థాయిలో అధిక బహుమతులు సాధించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్జీ-వన్ అండ్ టూ స్పోర్ట్స్ సూపర్వైజర్లు రమేష్‌కుమార్, నరేందర్‌రెడ్డి, కో-ఆర్డినేటర్లు సత్యనారాయణ, కిషోర్ పాల్గొన్నారు. .

## బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి బానోత్ తిరుపతినాయక్



**రామగుండం, జనంసాక్షి :**రామగుండం నియోజకవర్గనికి బిఆర్ఎస్ బొందల గడ్డగా చేస్తే అభివృద్ధి గడ్డగా చేసుకుంటూ ముందుకు వెళ్తున్న రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఏంఎస్ ఠాగూర్ నాయకత్వాన్ని బలపరచడమే లక్ష్యమని బానోత్ తిరుపతినాయక్ అన్నారు.ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ చేతులమీదుగా కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దీటి బాలరాజు,పాలకుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముక్కెర శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి, పర్శవేణి శ్రీనివాస్, మనోహర్‌రెడ్డి, అంతర్గం మాజీ సర్పంచ్ నూక రాజు, గీత శంకర్ రెడ్డి, సమ్మక్క సారక్క మాజీ చైర్మన్ గోలివాడ, అంతర్గం కో-ఆప్షన్ సభ్యులు గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వాసుపత్రి ముందు ధర్నా



**కామారెడ్డి జిల్లా అక్టోబర్ 11 (జనం సాక్షి)**కామారెడ్డి జనరల్ హాస్పిటల్లో ఆరోగ్యశ్రీ డాటా ఆపరేటర్లు, ఆక్సిజన్ ప్లాంట్ ఆపరేటర్లులను విధుల్లోకి తీసుకోవాలని గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని ధర్నా నిర్వహించారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జనరల్ హాస్పిటల్లో ఆరోగ్యశ్రీ డేటా ఆపరేటర్లు, ఆక్సిజన్ ప్లాంట్ ఆపరేటర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అమిన్ ఉద్దీన్, ఇమ్రాన్, గంగాధర్ మాట్లాడుతూగత పది సంవత్సరాలుగా విధుల్లో ఉన్న తాము, అక్టోబర్ ఒకటో తేదీ నుంచి విధుల్లోకి రావద్దని జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ వెంకటేశ్వర్లు హెచ్చరించారని ఆవేదన వ్యక్తం చేశారు.కరోనా సమయంలో ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా సేవలు అందించడం జరిగిందని, ఇప్పుడు ఉద్యోగాల నుండి తొలగించడం అన్యాయం అని వారు పేర్కొన్నారు .ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్‌ను కలవడం జరిగిందని మళ్లీ విధుల్లోకి చేర్చేలా చర్యలు తీసుకుంటానని చెప్పారనీ, అయితే, సూపరిడెంట్ వెంకటేశ్వర్లు బడ్జెట్ లేదని, విధుల్లోకి వస్తే కూడా జీతాలు ఇవ్వలేనని చెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం తమ కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయని, వెంటనే విధుల్లోకి తిరిగి తీసుకోవాలని, వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఇతర జిల్లాల్లో పనిచేస్తున్న ఆరోగ్యశ్రీ డేటా ఆపరేటర్లను తొలగించలేదని, కామారెడ్డిలో మాత్రమే ఈ అన్యాయం జరిగిందని పేర్కొన్నారు.తమ సమస్య పరిష్కారం కాని పక్షంలో పై అధికారులను, అవసరమైతే కోర్టు వరకు వెళ్లి తమ గోడు తెలియజేస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల రూపాయలు ఖర్చు ఇస్తుందని పేషెంట్ల దగ్గర డబ్బులు కూడా తీసుకుంటున్నారని ఆ వీడియో మా దగ్గర ఉన్నాయని తెలిపారు. మమ్ములను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని లేకపోతే ఆ వీడియోలు తీసుకొని పై అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దువ్వల సాయి కుమార్, నర్సింలు, హరి కుమార్, స్వరూప, ఆనంద్ పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు జడ్జి గవాయిపై జరిగిన దాడి గర్హనీయం



**గోదావరిఖని, జనంసాక్షి :**భారతదేశ సుప్రీంకోర్టు జడ్జి డిఆర్ గవాయిపై జరిగిన దారుణమైనదాడిని మాల సంఘం తీవ్రంగా ఖండిస్తుంది.దేశ అత్యున్నత న్యాయస్థానానికి చెందిన జడ్జిపై ఇలాంటి దుశ్చర్యలు జరగడం ప్రజాస్వామ్య విలువలకు మచ్చతేవడమే కాకుండా..న్యాయవ్యవస్థ స్వతంత్రతపై, భావప్రకటన స్వేచ్ఛ ,రాజ్యాంగంపై దాడిగా భావిస్తున్నామన్నారు.గవాయి సౌమ్యులు, బుద్ధిష్టు, సామాజిక న్యాయం, దళితుల హక్కుల కోసం కట్టుబడి పోరాడుతున్న ప్రముఖ వ్యక్తి అలాంటి వ్యక్తిపై దాడి జరగడం సమాజంలో అణిచివేతకు గురైనవర్గాల గొంతును అణగదొక్కే ప్రయత్నం అని ఆవేదన చెందుతున్నామన్నారు.మాల సంఘం ఈ దాడిపై తక్షణ విచారణ జరిపి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.సామాజిక న్యాయం..రాజ్యాంగ విలువల..పరిరక్షణ కోసం మాల సంఘం ఎల్లప్పుడు ముందుంటుందని వక్తలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాల సంఘం రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ మాలెం మధు మల్లేశం,రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ సెక్రెటరీ మగ్రి ఐలయ్య,జనవిజ్ఞాన పరిషత్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు ఎరుకల లక్ష్మణరావు,ప్రధాన కార్యదర్శి జూపాక పోశం, నంది నరేష్, టీం పెద్దపెల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అందుగుల రాజేశం, దాసరి రాజు,ముక్కా సుదర్శన్, పిట్టల వెంకటి కడమండ శ్రీహరి, గడ్డం నారాయణ, బొమ్మక వెంకటేశ్వర్లు, ,నల్లి శంకర్, దెబ్బేట భానుచందర్, దాసరి కిష్టయ్య, దాసరి రమేష్, దారా కుమార్,గూటం కొమరయ్య, వీరితోపాటు మాల సంఘం సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బ్రెయిన్ స్ట్రోక్‌తో యువతి మృతి

## నేత్రదానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులు



**రామగిరి, జనంసాక్షి :**రామగిరి మండలం 8వ కాలనీ ఎస్టీ-2041క్వార్టర్‌లో నివసించే జోగు కొమరమ్మ (48) రాత్రి బ్రెయిన్ స్ట్రోక్‌తో మరణించగా కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోదించారు .కొమరమ్మ నేత్రాలను దానం చేస్తే, ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చని కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి అవగాహన కల్పించారు.అక్కడే ఉన్నటు ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ మెంబర్ తిరుపతి, సదాశయ సభ్యులు కుమార్ ఒప్పించగా దుఃఖంలో కూడా స్పందించి కొమరమ్మ నేత్రాలను దానం చేయడానికి భర్త సారయ్య ఓసిపి-వన్ ఉద్యోగి, కొడుకులు వంశీకృష్ణ, అరుణ్‌కుమార్, కూతురు ప్రగతిశ్రీ అంగీకారం తెలిపారు.మృతుని నేత్రాలను ఎల్వీ ప్రసాద్ ఐ-బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్‌నాయక్ సేకరించి హైదరాబాదుకు తరలించారు.ఈ కార్యక్రమంలో సదాశయ సలహాదారులు మాజీ కార్పొరేటర్ మారెల్లి రాజిరెడ్డి,సదాశయ పట్టణ అధ్యక్షులు అనంతరాములు, మాజీ కార్పొరేట్ మందల కిషన్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, గడ్డం తిరుపతి, యోగేష్ ప్రకాష్ పాల్గొని నేత్రదాతకు ఘనంగా నివాళులు అర్పించారు .కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు- కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, సలహాదారులు లగిశెట్టి చంద్రమౌళి, పెద్దపెల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత, కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ కార్యదర్శి నల్లవెల్లి శంకర్, కోశాధికారి డాక్టర్ విజయకుమార్, ఓసీపీ-1ఇంజనీర్ రాజు అభినందించారు.

## ఆదివరాహస్వామిని దర్శించుకున్న జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లాకమాన్ పూర్ మండల కేంద్రంలోని సుప్రసిద్ధ ఆదివారం స్వామి క్షేత్రాన్ని సందర్శించి స్వామివారిని మంచిర్యాల జిల్లా జైపూర్ ఏసీపీ ఆరె వెంకటేశ్వర్లు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు రామానుజం ఏసిపి వెంకటేశ్వర్లుకు శాలువా కప్పి ఆశీర్వచనాలు అందించారు. ఆయన వెంట ఆకుల సత్యం, మట్ట రాజయ్య తదితరులు ఉన్నారు.